www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
మంగళవారం | 11 | ఫిబ్రవరి | 2025 పేజీలు 8

## పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి



-సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేయాలి
-మార్చి 15 నాటికి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి
-వెలుగుమట్ల అర్బన్ పార్కును సందర్శించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

2 లో

# మిర్చి రైతు కంట కన్నీరు..!

-ఖమ్మం మార్కెట్‌కు పోటెత్తిన మిర్చి
-లక్ష బస్తాలు రావడంతో ధర పతనం
-పెట్టుబడి కూడా రాదన్న వేదనలో మిర్చి రైతు





**ప్రజాపక్షం/ఖమ్మం :** మిర్చి రైతు కంట కన్నీరు ఒలుకుతుంది. మిర్చి ఘాటుకు ఎర్రబడాల్సిన రైతు ముఖం ధర పతనంతో నల్లబారి ఏమి చేయాలో పాలుపోని స్థితికి చేరుకుంటున్నారు. వ్యవసాయ ఉత్పత్తుల ధరల నియంత్రణపై పాలకులు పట్టు కోల్పోవడంతో రైతులు దయనీయ స్థితిని ఎదుర్కొంటున్నారు. సోమవారం ఖమ్మం మార్కెట్‌కు లక్ష బస్తాల మిర్చి వచ్చింది.

మిగతా 2లో..

## ఉపాధ్యాయ ఎంఎల్‌సికి
# 23 నామినేషన్లు

-మొత్తం ఓటర్లు 25,797 మంది



**ప్రజాపక్షం/ఖమ్మం :** నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ శాసన మండలి నియోజక వర్గానికి సంబంధించి మొత్తం 23 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. సోమవారం చివరి రోజు కావడంతో నామినేషన్లు భారీగానే దాఖలు చేశారు. 23 మంది 50 సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. 12 జిల్లాల పరిధిలోని 191 మండలాల్లో 25,797 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అత్యధికంగా హన్మకొండ జిల్లాలో 5215 మంది ఓటర్లు ఉండగా నల్లగొండ జిల్లాలో 4683 మంది, ఖమ్మంజిల్లాలో 4089 మంది ఓటర్లు ఉన్నారు. సిద్దిపేట జిల్లాలో నాలుగు మండలాలకు సంబంధించి 166 మంది, జనగాం జిల్లాలో

మిగతా 2లో..

## బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో 11 మంది మహిళా మావోయిస్టులు మృతి




-31 మందిలో ఐదుగురిని గుర్తించిన పోలీసులు
-వారిపై రూ.25 లక్షల రివార్డ్
-అడవుల్లో కొనసాగుతున్న కూంబింగ్

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో భద్రతా బలగాలు మావోయిస్టుల నడుమ ఆదివారం చోటు చేసుకున్న ఎన్‌కౌంటర్లో 11 మంది మహిళా మావోయిస్టులతో సహా 31 మంది మావోయిస్టులు మృతి చెందగా వారిలో ఐదుగురి మృతదేహాలను సోమవారం ఆ రాష్ట్ర పోలీసలు గుర్తించారు. గుర్తించిన వారిలో మావోయిస్టు పశ్చిమ బస్తర్ డివిజన్ కమిటీ సభ్యుడు హంగా కర్మ (రూ.8 లక్షల రివార్డు), ప్లాంటూన్ నెంబర్ మంగూ హేమ్లా (రూ.5 లక్షల రివార్డు) నేషన్ పార్ట్ ఏరియా కమిటి సభ్యుడు సుభాష్ ఓయం (రూ.5లక్షలు), గంగులూరి ఏరియా కమిటీ సభ్యుడు సన్ను(రూ.5 లక్షలు), మరోకరు నేషల్ పార్క్ కమిటీ ఏరియా సభ్యులు రమేష్ (రూ.2లక్షల రివార్డు) ఉన్నారు. గుర్తించి వారిపై రూ.25 లక్షల రివార్డు ఉంది. ఇంకా 26 మందిని గుర్తించాల్సి ఉండగా వారి మృతదేహాలను గుర్తించాల్సి ఉండటంతో వాటిని ప్రత్యేక షెడ్‌టెంట్‌లో భద్ర పరిచారు. తాజా ఎన్ కౌంటర్‌తో ఈ ఏడాది మొదలు

మిగతా 2లో..

## తర్ఫీదు లేకనే
# తరచూ ప్రమాదాలు..!





-ప్రాణాలు హరిస్తున్న మైనర్ల డ్రైవింగ్
-వరుస ప్రమాదాలతో భయాందోళన

**ప్రజాపక్షం/ఖమ్మం :** వరుస ప్రమాదాలు ఖమ్మంజిల్లాలో ఇప్పుడు తీవ్ర చర్చనీయాం శమయ్యాయి. ఒకదాని వెనక మరో ఘటన జరుగుతుండటం అసలు ట్రాక్టర్లపై ప్రయాణించాలంటేనే భయపడే పరిస్థితి వచ్చింది. బోనకల్‌లో ట్రాక్టర్ ప్రమాదంలో ఒక మహిళ మరణించి 11 మంది గాయపడిన ఘటన మరువక ముందే కొణిజర్ల మండలంలో సాగర్ కాలువలో పడి ట్రాక్టర్ డ్రైవర్ మృతి. దీనిపై చర్చ సాగుతుండగానే ఎర్రుపాలెం మండలంలో ట్రాక్టర్ అదుపు తప్పడంతో సోమవారం డ్రైవర్ మృతిచెందాడు. వీటన్నింటి వెనక ఒక కారణం సరైన శిక్షణ లేకుండా

మిగతా 2లో..

# మిర్చి రైతు కంట కన్నీరు..!

(మొదటిపేజీ తరువాయి)

అంతే మిర్చి అధికంగా రావడం గమనించిన వ్యాపారులు సిండికేట్‌గా మారి ధరను తగ్గించేశారు. జెండాపాట రూ.14వేలు పలకగా రూ. 10వేల నుంచి రూ.11వేలకు మాత్రమే మిర్చిని కొనుగోలు చేశారని అతికొద్ది మంది రైతులకు సంబంధించి రూ.13వేల వరకు కొనుగోలు చేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం మార్కెట్‌లో వ్యాపారులు సిండికేట్‌గా మారడంతో ధరను నియంత్రించి రైతులకు నష్టం కలిగిస్తున్నారని తీవ్ర ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష తర్వాత కూడా వ్యాపార వర్గాల్లో మార్పు రాకపోవడం గమనార్హం. ఇటీవల రైతు సంఘాల ఆందోళన సందర్భంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు త్వరలోనే రైతు సంఘాలతో సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నప్పటికీ అది జరగక పోగా వ్యాపారుల వైఖరిలో కూడా ఎటువంటి మార్పు లేదు. గత రెండేళ్లు మిర్చి ధర క్వింటా ఒక్కింటి రూ.20వేలు పైబడి పలకడంతో ఈ ఏడాది మిర్చి సాగుపై రైతులు దృష్టి సారించారు. సాగు పెరగడంతో పాటు ఈ ఏడాది పెట్టుబడులు పెరిగాయి. తెగుళ్లు, అననుకూల వాతావరణం పెట్టుబడులు పెరిగేందుకు కారణం కాగా మిర్చి సాగు చేసిన కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. గడిచిన రెండేళ్లు మిర్చికి ధర ఉండడంతో కౌలును అమాంతం పెంచేశారు. పూర్తి నీటి వసతి కలిగిన ఎకరం కౌలు రూ. 25వేల నుంచి రూ. 35 వేల వరకు వెళ్లింది. ముందస్తు కౌలు చెల్లింపులతో కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనక తప్పడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మిర్చి రైతులను దగా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని మిర్చి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

# తర్ఫీదు లేకనే తరచూ ప్రమాదాలు..!

(మొదటిపేజీ తరువాయి)



వాహనాలను నడపడం ఇందుకు కారణమవుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రంగంలో దుక్కులు దున్నేందుకు ఇతర వ్యవసాయ పనులు చేయడంతో పాటు కూలీల రవాణాకు ఎక్కువగా ట్రాక్టర్‌ను ఉపయోగిస్తారు. ముఖ్యంగా వరి నాట్లు, మిర్చి కోతల సమయాల్లో కూలీల తరలింపు ఎక్కువగా ఉంటుంది. ఇప్పుడు మిర్చి కోతలు ముమ్మరంగా సాగుతున్న వేళ ఈ ట్రాక్టర్ ప్రమాదాలు కూలీలను భయపెడుతున్నాయి. వేగంగా ట్రాక్టర్ నడపటం, వేగాన్ని అదుపు చేయలేక ఏదో ఒక ప్రమాదానికి గురికావడం తరచూ జరుగుతుంది. అన్నింటికి మించి గ్రామీణ ప్రాంతాల్లో మైనర్ల డ్రైవింగ్ కూడా ఇబ్బందికరంగానే మారింది. అంతేకాకుండా ట్రాక్టర్ నడుపుతూ డెక్కులల్లో పాటలు పెట్టుకొని డ్రైవింగ్ చేయడం వల్ల పక్కన వచ్చే వాహనాల శబ్దం వినపడే పరిస్థితి ఉండదు. తద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. బోనకల్ ఘటనలోనూ ఈ కోణం వెలుగు చూసింది. శిక్షణ పొంది లైసెన్స్‌లు లేని డ్రైవర్లు వాహనాలను నడుపుతుండటం వల్ల ఈ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వాహన తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉంది. ప్రతి గ్రామంలోనూ ఆ ట్రాక్టర్‌కు సంబంధించిన వివరాలను సేకరించి తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇటువంటిదే ఆటో డ్రైవర్ల విషయంలోనూ పోలీసులు, అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉంది. లెక్కకు మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం డ్రైవర్ కూర్చున్న స్థానంలో ఉండి కూడా స్వేచ్ఛగా ఆటోను నడపలేకపోవడం ప్రమాదాలకు కారణమవుతుంది. పట్టణ ప్రాంతాల్లో కొంత మేరకు తనిఖీలు జరుగుతున్న గ్రామీణ ప్రాంతాల్లో తనిఖీలు లేకపోవడంతో ఈ ప్రమాదాలకు కారణమవుతుంది. ఆ వైపు దృష్టిసారించి ప్రమాదాలను నివారించాలని కోరుతున్నారు.


# పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని వెలుగుమట్ల అర్బన్ పార్కును ప్రజలకు ఆకర్షణీయమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, జిల్లా అటవీ శాఖాధికారి సిద్దార్థ్ విక్రమ్‌సింగ్‌తో కలిసి వెలుగు మట్ల అర్బన్ పార్కును సందర్శించారు. వెలుగు మట్ల అర్బన్ పార్కు దగ్గర మెయిన్ రోడ్డు నుంచి పార్కు వరకు జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెయిన్ రోడ్డు వద్ద వెలుగుమట్ల అర్బన్ పార్కు గురించి తెలిసేవిధంగా ఆర్చిని ఆకర్షణీయంగా ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు నిర్మాణ పనులు రెండు వైపుల నుంచి జరగాలని మార్చి 15 నాటికి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పార్కు గురించి తెలిసేలా సమాచార బోర్డులను సమీకృత కలెక్టరేట్ బస్‌స్టాప్ వద్ద ఏర్పాటు చేయాలని, అక్కడి నుంచి వెలుగుమట్ల అర్కన్ పార్కుకు వచ్చేందుకు వీలుగా వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడతామని తెలిపారు. అర్బన్ పార్కుకు ప్రత్యేకంగా బస్ సర్వీస్‌ను నడిపేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లోని ప్రగతి రిసార్ట్‌ను ట్రెడిషనల్ ప్లాంట్స్‌తో ఆకర్షణీయంగా తయారు చేశారని అదే రీతిలో వెలుగుమట్ల అర్బన్ పార్కును ఆకర్షణీయంగా రూపొందించేందుకు చర్యలు చేపట్టాలని, ఒకసారి ప్రగతి రిసార్ట్‌కు వెళ్లి పరిశీలించి రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. వెలుగుమట్ల అర్బన్ పార్కులో వీలైనంత అధికంగా బెస్ట్ వ్యూస్ కనిపించేలా సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలన్నారు. పర్యాటకులు ఇక్కడ ఫోటోలు తీసుకుని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం వల్ల మన పార్కుకు మంచి గుర్తింపు రావాలన్నారు. పార్కులో సైక్లింగ్ ట్రాక్ ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేయాలని అవసరమైన సైకిల్స్ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పార్కుకు ప్రజలు వచ్చి వన భోజనాలు చేసేవిధంగా ఏర్పాటు ఉండాలన్నారు. పార్కు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యూ పాయింట్ వద్ద చేపడుతున్న నిర్మాణాలు పరిశీలించి సూచనలు చేశారు. క్యాంటీన్ పూర్తి ప్లాస్టిక్ రహితంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దశల వారీగా అర్బన్ పార్కు పూర్తి స్థాయిలో అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. వెలుగుమట్ల పార్కు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అటవీ బీట్ అధికారులకు యూనిఫాం, షూస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, ఖమ్మం ఫారెస్ట్ రేంజ్ అధికారి జి. నాగేశ్వరరావు, పబ్లిక్ హెల్త్ ఏఈ అనిత, అటవీ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో 11 మంది మహిళా మావోయిస్టులు మృతి

(మొదటిపేజీ తరువాయి)



ఇప్పటి వరకు 81 మంది మావోయిస్టులను బలగాలు మట్టుపెట్టాయి. బీజాపూర్ జిల్లాలోని మద్దెడ్, ఫర్సెగట్ పోలీస్ స్టేషన్ సరిహద్దుల్లోని అటవీ కొండలు, ఇంద్రావతి నేషనల్ పార్క్ ప్రాంతంలో తెలంగాణ మావోయిస్టు ప్రత్యేక జోనల్ రాష్ట్ర కార్యదర్శి బండి ప్రకాష్ అలియాస్ భాస్కర్, నేషనల్ పార్క్ కమిటీ ఏరియా సభ్యులు ఉన్నారనే పక్కా సమాచారం మేరకు జరిగిన కూంబి ంగ్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. మావోయిస్టులతో పాటు ఇద్దర జవాన్లు సైతం మృత్యువాత పడ్డారు. ఘటనా స్థలంలో 24 తుపాకులు, మందుగుండు సామాగ్రి స్వాదీనం చేసుకున్న పోలీసులు మృత దేహాలను ప్రత్యేక హెలీకాప్టర్‌లో తరలించిన విషయం విధితమే. ఇప్పటికైనా మావోయిస్టులు హింసా మార్గాన్ని వీడి జన జీవన స్రవంతిలో కలవాలని ఐజి సుందర్ రాజన్ తెలిపారు.

# రేపు ఎస్‌ఎస్‌సి టాలెంట్ టెస్ట్




**ప్రజాపక్షం/ఖమ్మం :** ఖమ్మంజిల్లా విద్యాశాఖ సహకారంతో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు నిర్వహిస్తున్న పదవ తరగతి ప్రతిభా పాటవ పరీక్ష (టాలెంట్ టెస్ట్) బుధవారం జరుగుతుందని ట్రస్ట్ ఛైర్మన్ పరిశ పుల్లయ్య తెలిపారు. ఖమ్మంజిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఇందుకు అర్హులని ఆయన తెలిపారు. ప్రతిభా పాటవ పరీక్ష రెండు స్థాయిల్లో జరుగుతుందని మొదటి దశ ఈనెల 12న బుధవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి మండల స్థాయిలో జరుగుతుందన్నారు. ఈ పరీక్షకు ప్రతి ఉన్నత పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు పరీక్షకు హాజరు కావచ్చునని ఆయన తెలిపారు. మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి ఈనెల 16న జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పరీక్షను ఖమ్మం సైన్స్ మ్యూజియంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షల్లో ప్రథమ బహుమతి సాధించిన వారికి జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో పాటు రూ. 10వేల నగదు, ద్వితీయ స్థానానికి ఆరువేలు, తృతీయ స్థానానికి నాలుగు వేలు, సబ్జెక్ట్ టాపర్స్‌కు రూ.1500ల చొప్పున బహుమతి అందించడంతో పాటు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందించడం జరుగుతుందని పుల్లయ్య తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు దీనిని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# ఉపాధ్యాయ ఎంఎల్‌సికి 23 నామినేషన్లు

(మొదటిపేజీ తరువాయి)

12 మండలాలకు సంబంధించి 1002 మంది, వరంగల్ జిల్లాలో 2352 మంది, మహబూబాబాద్ జిల్లాలో 1663 మంది ఓటర్లు ఉన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏడు మండలాల పరిధిలో 329 మంది, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 23 మండలాల పరిధిలో 2022 మంది, యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలకు సంబంధించి 984 మంది, సూర్యాపేట జిల్లాలో 23 మండలాలకు సంబంధించి 2664 మంది ఓటర్లు ఉన్నారు. ఈనెల 27న ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలు జరగనున్నాయి. ఉపాధ్యాయ ఎన్నికలకు సంబంధించి పోటీ చేసేందుకు ఉపాధ్యాయుడై ఉండాల్సిన అవసరం లేకపోవడంతో ఉపాధ్యాయ సంఘాలు బలపరుస్తున్నప్పటికీ ఉపాధ్యాయేతరులు కూడా బరిలో నిలిచారు. పిఆర్‌టియు అభ్యర్థిగా పింగిలి శ్రీపాల్ రెడ్డి పోటీ చేస్తుండగా ఆయనకు పలు సంఘాలు మద్దతునిచ్చాయి. టిఎస్‌యుటిఎఫ్ అభ్యర్థి గా, ప్రస్తుత శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి పోటీ చేస్తుండగా మాజీ ఎంఎల్‌సి పూల రవీందర్‌ను ఎస్టియు బలపరుస్తుంది.

# సింగరేణి అధికారుల తీరుపై తిరగబడ్డ కిష్టారం ప్రజలు






**ప్రజాపక్షం/సత్తుపల్లి:** అంబేద్కర్ నగర్ పక్కన రూ. 400 కోట్ల తో నిర్మించిన సైలో బంకర్ ని తొలగించాలని, తమకు పునరావాసం కల్పించాలని స్పందించకుంటే ఉద్యమమే అని హెచ్చరించారు. కిష్టారం గ్రామంలోని అంబేద్కర్ నగర్, బీసీ కాలనీ లకు చెందిన ప్రజలు. సింగరేణి అధికారుల తీరుకు నిరసనగా సుమారు 500 కుటుంబాల నుండి ప్రజలు దండయాత్రగా బయలుదేరి ఖమ్మం సత్తుపల్లి హైవేపై బైఠాయించి, రాస్తారోకో నిర్వహించారు. ఒకసారిగా జరిగిన అనూహ్య పరిణామంతో ఖమ్మం, సత్తుపల్లి హైపై భారీగా కిలోమీటర్ల కొద్ది ట్రాఫిక్ నిలిచిపోయింది. అనంతరం అక్కడనుండి రిలే నిరాహార దీక్ష శిబిరానికి చేరుకున్న ప్రజలు సింగరేణి అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సమస్య పరిష్కరించకుంటే 15 రోజుల వరకు శాంతియుతంగా నిరాహార దీక్ష నిర్వహిస్తామని తర్వాత ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సింగరేణి సంస్థ బొగ్గును రైలు మార్గం ద్వారా తరలించేందుకు రూ.400 కోట్ల వ్యయంతో నిర్మించిన సైలో బంకర్ నుంచి వెలువడుతున్న పొల్యూషన్ తో కిష్టారం గ్రామపంచాయతీ అంబేద్కర్ నగర్, బీసీ కాలనీ కి చెందిన ప్రజలు పదుల సంఖ్యలో శ్వాసకోశ, కిడ్నీ, సంబంధిత వ్యాధి గ్రస్తులుగా మారి మృత్యువాత పడుతున్నారన్నారు. గత నెలలో ఓ వ్యక్తి తన చావుకు సింగరేణి కారణమంటూ సోషల్ మీడియాలో సెల్ఫీ వీడియో తీసుకుని మృతి చెందినా అధికారుల్లో చలనం రాలేదని మండిపడ్డారు. ఈ విషయాలపై గత వారం సింగరేణి జీఎం ను కలిసి అంబేద్కర్ నగర్, బీసీ కాలనీ ప్రజలను పొల్యూషన్ బారినుంచి కాపాడాలని విన్నవించామని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం కిష్టారం ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ యం.వి నరసింహారావు కాలనీలలో పర్యటించి, ప్రజలకు ఎటువంటి హామీ ఇవ్వకుండా వెనుదిరిగారన్నారు. మా సమస్యలు పరిష్కరించకుంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గత నెలలో జిల్లా కలెక్టర్ కిష్టారం గ్రామం పర్యటనకు విచ్చేసిన సందర్భంలో అంబేద్కర్ నగర్, బీసీ కాలనీ కి చెందిన స్థానిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారని జిల్లా కలెక్టర్, సింగరేణి జీఎం స్థానిక ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు. శిభిరంను సాయంత్రం 6 గంటలకు సత్తుపల్లి, కిష్టారం ఓసిల పిఓలు, ఎస్ఓటూ జిఎం సందర్శించి గ్రామస్థులతో మాట్లాడుతున్నారు. కిష్టారం అంబేద్కర్ నగర్ కాలనీ, బిసి కాలనీ ప్రజలు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



**-అధికారులు సమయపాలన పాటించాలి**
**-గైర్హాజరైన అధికారులకు నోటీసులు జారీ**
**-ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, డిఆర్‌వో ఎ. పద్మజ, డిఆర్‌డివో సన్యాసయ్య లతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని అనుమతులు లేకుండా గైర్హాజరైన అధికారులకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లకు సమాచారం అందించి వారి అనుమతి లేకుండా జిల్లా అధికారులు హెడ్ క్వార్టర్ వదిలి వెళ్లడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులకు శాఖపరమైన సమావేశాలు హైదరాబాద్‌లో ఏమైనా ఉంటే ముందుగా జిల్లా యంత్రాంగం అనుమతి తీసుకోవాలని, ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు ఉదయం సమయానికి వచ్చి అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు అందుబాటులో లేని సమయంలో సీనియర్ అధికారి ఉండేవిధంగా ఏర్పాటు చేయాలని ప్రజలతో మర్యాదగా, జవాబుదారితనంతో ప్రవర్తించాలన్నారు. ఖమ్మం నగరంలోని పాక బండ బజార్‌కు చెందిన జి. ఝూన్సీ తన కుమార్తె భవానికి శాశ్వత దృష్టిలోపం ఉందని 100 శాతం వైకల్యంతో సదరం సర్టిఫికెట్ జారీ చేయాలని దరఖాస్తు చేశారు. ఖమ్మం నగరానికి చెందిన బి. వినయ్‌కుమార్ తనకు వికలాంగుల కోటాలో డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఖమ్మం అర్బన్ మండలం పుట్టకోటకు చెందిన డి. నర్సమ్మ తాను గత 50 ఏళ్లుగా పోడు వ్యవసాయం చేస్తున్నానని తనకు పట్టా పుస్తకం ఇప్పించాలని దరఖాస్తు చేశారు. దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్ వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

# కేశవ్ మృతదేహానికి రీ పోస్ట్‌మార్టం జరిపించాలి

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** కేశవ్ మృతదేహానికి రి పోస్ట్‌మార్టం జరిపి సమగ్ర విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని కోరుతూ ముదిగొండ మండలం ముత్తారం గ్రామానికి చెందిన బాధితులు సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నాచౌక్‌లో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ గతేడాది డిసెంబర్ 25న గొల్లముడి కేశవ్ ఇంట్లో ఉరేసుకుని మృతిచెందాడని ఈ మృతిపై పలు అనుమానాలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపించారు. కేశవ్‌ను చంపి ఆత్మహత్యగా చిత్రీకరించినట్లు వారు ఆరోపించారు. అదే గ్రామానికి చెందిన ఓ యువతితో కేశవ్‌కు పరిచయం ఏర్పడి ఆ పరిచయం కాస్త ప్రేమగా మారిందని వారిద్దరు పెళ్లి చేసుకుందామనుకున్నారని వారు తెలిపారు. క్రిస్మస్ పండుగ రోజున పెళ్లి చేసుకుంటున్నారని అమ్మాయి తల్లిదండ్రులకు తెలిసి పథకం ప్రకారం కేశవ్‌ను హత్య చేయించి ఉంటారని వారు ఆరోపించారు. కేశవ్ మృతదేహానికి రి పోస్ట్‌మార్టం జరిపించి సమగ్ర విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని వారు కోరారు. అనంతరం అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కేశవ్ సోదరి స్వప్న, భారతమ్మ, నాగయ్య, కుమారి, భద్రమ్మ, సునీత,నవీన్,బంధువులు,గ్రామస్తులు పాల్గొన్నారు.




# ఎన్నికలెప్పుడొచ్చినా సిద్ధంగా ఉండాలి

**- సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా**
**- కార్యకర్తల నుంచి నాయకుడు పుడతాడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్**
**- ఎంవి పాలెంలో అట్టహాసంగా ఖమ్మంరూరల్ మండల సమితి సమావేశం**





**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** స్థానిక సంస్థ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ఎర్రజెండాను ఎగరవేసేందుకు సిపిఐ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సిపిఐ రాష్ట్రం కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా కోరారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలం ఎంవి,పాలెం గ్రామంలోని సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు మాధవరావు నివాసంలో మండల సమితి సమావేశాన్ని ఏదులాపురం సొసైటీ డైరెక్టర్ పాసంగుల చంద్రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మౌలానా మాట్లాడారు...మండల పరిషత్ ఏర్పడిన నాటి నుంచి అధ్యక్ష పదవిని సిపిఐ పార్టీ ఎక్కువ కాలం కైవసం చేసకున్నట్లు తెలిపారు. ఈసారి కూడా మిత్రపక్షాల సహకారంతో ఎర్రజెండాను ఎగురవేసేందుకు శ్రేణులు సమయత్తం కావాలన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో బలీయమైన శక్తిగా ఉన్న సిపిఐ పార్టీని బలహీనపరచటానికి అనేక కుయుక్తులు పన్ని కనుమరుగయ్యారన్నారు. శ్రీరామ రక్షలాంటి నాయకత్వం సిపిఐ పార్టీకి అండగా ఉందని మనకు బలం ఉన్న ప్రతి చోట పోటీ చేయాలని దిశా నిర్దేశం చేశారు. సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ..సిపిఐ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు అన్ని గ్రామాల్లో శాఖ సమావేశాలు నిర్వహించుకొని, సిపిఐ పార్టీని మరింత బలోపేతం చేసుకోవాలన్నారు. సిపిఐ పార్టీకి కాంగ్రెస్‌తో ఉన్న మైత్రిని కొనసాగించేందుకు సిద్ధంగా ఉందని, ఇచ్చిపుచ్చుకునే రీతిలో ఒప్పందాలు ఉండాలన్నారు. కార్యకర్తల నుంచి నాయకుడు పుడతాడ అన్న విషయాన్ని కార్యకర్తలు గుర్తెరిగి సైనికుల్లా పనిచేయాలన్నారు. సిపిఐ పార్టీ శత జయంతి ఉత్సవాలు ఖమ్మంలో జరగనున్నాయని, వీటికి 46దేశాల భాతర కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఇది మనకెంతో గౌరవమైనదని సిపిఐ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లి విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎంవీ,పాలెం మండల కేంద్రం చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీగా ఇచ్చిన ఆత్మీయ భరోసా రైతులందరికీ ఇవ్వాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి, అజ్మీర రామ్మూర్తి నాయక్, సిద్ధినేని కర్ణకుమార్, జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్, యడ్లపల్లి శంకరయ్య, ఉన్నం రంగారావు, చెరుకుపల్లి భాస్కర్, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మండల సమితి సభ్యులు ఏలూరి భాస్కర్, బానోత్ రామ్మూర్తి, మామిడి శంకరయ్య, వెంపటి సురేందర్, దండి రంగారావు, వెన్నం భాస్కర్, రామిడి రమేష్, కలింగ మోహన్ రావు, వెంకటేశ్వర్లు, వెంపటి రాము, బండి ఉపేందర్, యువజన సంఘం సభ్యులు మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి, ఉసికల రవి పాల్గొన్నారు.

# వినతులను త్వరగా పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రజావాణిలో వచ్చిన వినతులను త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్, ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ ఇంచార్జి కమిషనర్ డా॥ పి. శ్రీజ తెలిపారు. సోమవారం ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఇంచార్జి కమిషనర్ శ్రీజ పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా కార్పోరేషన్ కార్యాలయంలో స్వీకరించిన దరఖాస్తులను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మంగళవారం సాయంత్రం నాటికి ఈ ప్రక్రియ పూర్తి కావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు స్పెషల్ డ్రైవ్



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** నగర శివారు ధంసాలాపురం గ్రామం సమీపంలో ఉన్న రైల్వే బ్రిడ్జి రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారటంతో వాటిని నియంత్రించేందుకు పోలీసు, అర్ అండ్‌బి అధికారులు సమన్వయంతో సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఖానాపురం హవేలి, ట్రాఫిక్ పోలీసులు ఆర్‌అండ్‌బి డిఈ, ఏఈలతో కలిసి వంతెన ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈప్రాంతంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరగటానికి ప్రధాన కారణం ర్యాష్‌డ్రైవింగ్, మద్యం మత్తులో వాహనాలు నడపటంతో పాటు మలుపువద్ద, వంతెనకు ఇరువైపులా సూచిక బోర్డులు లేకపోవడం కారణమన్నారు. వాహనదారులు అవగాహనా, అప్రమత్తతో వాహనాలు నడిపితే ప్రమాదాలు జరగవన్నారు. నిబంధనలు పాటిస్తే సురక్షితంగా గమ్యాలకు చేరుకోవచ్చని అన్నారు. ఆయన వెంట రోడ్లు భవనాల శాఖ డివిజన్, అసిస్టెంట్ ఇంజనీర్లు జి.చంద్రశేఖర్, ప్రవిణ్, ఖానాపురం హవేలీ పోలీసుస్టేషన్ సిఐ భానుప్రకాశ్, ట్రాఫిక్ సిఐ మోహన్‌బాబు ఉన్నారు.

# నామినేషన్‌కు తరలిన పిఆర్‌టియు




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** పిఆర్‌టియు ఉపాధ్యాయ ఎంఎల్‌సి పింగిలి శ్రీపాల్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి పిఆర్‌టియు ఖమ్మంజిల్లా ఉపాధ్యాయులు భారీగా తరలి వెళ్లారు. నల్లగొండలో సోమవారం నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ నియోజక వర్గ పిఆర్‌టియు ఎంఎల్‌సి అభ్యర్థిగా పింగిలి శ్రీపాల్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి ఖమ్మంజిల్లా పిఆర్‌టియు శాఖ నుంచి ఉపాధ్యాయులు భారీగా తరలి వెళ్లారు. 60 కార్లలో సుమారు 300 మంది ఉపాధ్యాయులు నామినేషన్‌కు తరిలారు. ఖమ్మం నుంచి నల్లగొండ వరకు శ్రీపాల్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని పిఆర్‌టియు ఖమ్మంజిల్లా శాఖ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి) జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రంగారావు, మాజీ జిల్లా అధ్యక్షులు మోత్కూరి మధు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రచయిత రవికి కవిత గెలుపు పురస్కారం



**ప్రజాపక్షం/బోనకల్:** మండలంలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన యువ రచయిత కొమ్ము రవికి కవిత గెలుపు పురస్కారం సోమవారం దక్కింది. తెలంగాణ రాష్ట్రంలోని సాహితి సంస్థ అక్షరాల తోవ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ కవితల పోటీలలో స్వార్థపు బుద్ది అనే అంశంపై రవికి అవార్డు లభించింది. ఖమ్మం జడ్పీ ఛైర్మన్ హాల్ పురస్కారాన్ని అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్‌లు చేతుల మీదుగా ఘనంగా సత్కరించి అందజేశారు. రవికి పురస్కారం దక్కడంతో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, మండల కార్యదర్శి యంగల ఆనందరావు, ముష్టికుంట్ల శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, మాజీ ప్రజాప్రతినిధులు కొంగర వెంకటనారాయణ, షేక్ ఖీజాన్‌ఖీ, పిల్లలమర్రి మహేశ్వరి తదితరులు అభినందించారు.

# పది విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలి




**ప్రజాపక్షం/ తల్లాడ :** త్వరలో జరుగనున్న పదవతరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని విశ్రాంత జ్యూడిషియల్ ప్రసాద్ సూచించారు. తల్లాడ మండల పరిధిలోని రైతు వేదిక నందు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ వారు, రిటైర్డ్ ఎంపిడిఓ ఎండి.నవాబ్‌పాషా ఆధ్వర్యంలో ప్రేరణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సమయంలో ఎదురయ్యే వివిధ సమస్యలను ఏ విధంగా ఎదుర్కొవాలో మెళకువలు, సూచలనలిచ్చారు. అదేవిధంగా భావిజీవితం ఏ విధంగా తీర్చిదిద్దుకోవాలో జీవితంలో ఎదగటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మోటివేషన్ క్లాసులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ ఎం.దామోదర్‌ప్రసాద్, హెచ్‌ఎం విజయలక్ష్మి , నోడల్ ఆఫీసర్ పి.నర్సింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దయాకర్‌రెడ్డికి మల్లారెడ్డి బర్త్‌డే విశేష్



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్‌: మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంఛార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డికి జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది మల్లారెడ్డి సోమవారం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మంనగరంలోని కార్యాలయంలో కలిసి శాలువతో సత్కరించి, బొకేను అందజేసి, కేక్‌కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ డైరెక్టర్ తేజావత్ పంతుల్‌నాయక్, నాయకులు తోట వీరభద్రం, గునిగంటి సురేష్, చీకటి శ్రీనివాస్, మాలోత్ భోజ్యానాయక్, వెంకటనారాయణ, కార్యకర్తలు, అభిమానులుపాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల వితరణ



ప్రజాపక్షం/ తల్లాడ : తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు ఆశ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు అడపా అనీల్‌చౌదరి ఆధ్వర్యంలో బుక్స్, సెండ్ గైడ్స్‌ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెన్త్ క్లాస్ విద్యార్థులు మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలకు మంచిగా చదువుకుని ఎక్కువ ఉత్తీర్ణత సాధించి నూతనకల్ గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చి తమ ఉపాధ్యాయులను, తల్లిదండ్రుల ఆశయాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ప్రతిభ పాటవ పరీక్షకు ఆసిఫ్



ప్రజాపక్షం/ తల్లాడ : తల్లాడ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పినపాకకు చెందిన విద్యార్థి షేక్.ఆసిఫ్ సోమవారం ఖమ్మం పాత డిఇఓ కార్యాలయంలోని సైన్స్ మ్యూజియంలో జరిగిన జిల్లాస్థాయి భౌతికశాస్త్ర ప్రతిభ పాటవ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభను కనబర్చి జిల్లాస్థాయిలో రెండవస్థానం సాధించి రాష్ట్రస్థాయి ప్రతిభ పాటవ పరీక్షకు అర్హత సాధించాడు. అనంతరం నిర్వాహకులు షేక్.ఆసిఫ్‌కు మెడల్, ప్రశంసాపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం నర్సింహారావు, ఉపాధ్యాయులు తదితరులు రాష్ట్రస్థాయి ప్రతిభపాటవ పరీక్షకు ఎంపికైన షేక్.ఆసిఫ్‌ను అభినందించారు.

## ఘనంగా దయాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/ తల్లాడ : తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తంబూరు దయాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఖమ్మంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, ఎర్రి నర్సింహారావు, శీలం కోటారెడ్డి, కాంగ్రెస్ పార్టీ తల్లాడ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, దుండేటి కేశవరెడ్డి హాజరై దయాకర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజల సమస్యలు నిరంతరం పరిష్కరిస్తున్న ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు తల్లాడ మండల నాయకులు పాల్గొన్నారు.

## కళ్యాణి ఫైర్‌వర్క్స్ షాపు ప్రారంభం



ప్రజాపక్షం/ తల్లాడ : తల్లాడ మండలంలోని అంబేద్కర్‌నగర్ సమీపంలో ప్రధాన రహదారి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన కళ్యాణి ఫైర్‌వర్క్స్ నూతన షాపును వైరా ఫైర్‌స్టేషన్ ఆఫీసర్ అమరనేని శ్రీనివాసరావు, వేముల పల్లి సాయిమణికంఠ కళ్యాణి చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. వేముపల్లి నర్సింహారావు, సుజాత దంపతుల ఆధ్వర్యంలో నూతన షాపును ఏర్పాటు చేయగా తల్లాడ, వైరా, ఏన్కూరు మండలాల ప్రజలకు అందుబాటులో ఉన్న ఆ షాపును సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంబూరి మోహన్‌రావు, వేమిశెట్టి నాగన్న, వెంకటేశ్వరరావు, కృష్ణారావు, చిన్నస్వామి, వెంకటయ్య, దారా శ్రీను, గుంటుపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కంపుకొడుతున్న మణుగూరు మున్సిపాలిటీ..!

-చెత్తా చెదారంతో దర్శనమిస్తున్న వీధులు
-శ్రీ శ్రీ నగర్, సుందరయ్య నగర్‌లో అస్తవ్యస్తంగా డ్రైనేజీలు
-మణుగూరు అభివృద్ధి, అపరిశుభ్రతపై
'ప్రజాపక్షం' అందిస్తున్న ప్రత్యేక కథనం





ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరు మున్సిపాలిటీ కంపు కొడుతుంది. మున్సిపాలిటీ పరిధిలోని పలువు వీధులు చెత్తాచెదారంతో దర్శనమిస్తున్నాయి. శ్రీ శ్రీ నగర్, సుందరయ్య నగర్ లో డ్రైనేజీలో అస్త వ్యస్తంగా పట్టించుకునే నాధుడే కరువయ్యారు... పేరుకే మున్సిపాలిటీ కానీ కనీసం పంచాయితీ సేవలు కూడా ఇక్కడ ఇక్కడ కరువయ్యాయి.. మణుగూరు మున్సిపాలిటిగా ఏర్పడి ఏళ్ళు గడుస్తున్నా... అభివృద్ధి మాత్రం ఎక్కడ జరిగినట్లు మచ్చుకైన కనపడడం లేదు. పైన పటారం.. లోన లొటారం అనే సామేతలాగా మున్సిపాలిటి అభివృద్ధి కనబడుతుంది. పట్టణ ప్రధాన రహదారి మాత్రమే పారిశుధ్య కార్యక్రమాలు జరుగుతున్నాయి.. కానీ పలు కాలనీలు మాత్రం చెత్తకుప్పలతో, మురుగుడ్రైనేజీలతో దర్శనమిస్తున్నాయి. మణుగూరును మున్సిపాలిటిగా చేస్తే ఎంతగానో అభివృద్ధి చెందుతుందని అనుకుంటే.. అభివృద్ధి ఏమో కానీ చెత్తకుప్పలు, పందులు.. ఈగలు, దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాల భారిన పడుతున్నారు. ఎక్కడ చూసిన సమస్యల వలయాలు దర్శనమిస్తుండగా మున్సిపాలిటి అధికారులు సమస్యలను పరిష్కరించినట్లు దాఖలాలు లేవు. పట్టణ ప్రధాన రహదారి నిత్యం పారిశుధ్య పనులు నిర్వహిస్తారే కానీ... కాలనీల్లో పారిశుధ్య పనులు నిర్వహిద్దామని అధికారులు ఆలోచన లేకుండా పోయింది. ఇంటి పన్నులు సమయం వస్తే కట్టాల్సిందేనని ముక్కు పిండి వసూలు చేస్తారు... పన్నులు కట్టకుండా వస్తుసామాగ్రిని జప్తు చేస్తామని హెచ్చరికలు జారీ చేసే అధికారులు... సమస్యలను మాత్రం ఎందుకు పరిష్కరించడం లేదన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. కొన్ని కాలనీల్లో అయితే ఎక్కడ పడితే చెత్త కుప్పలు కుప్పలు తెప్పలుగా పేరుకుపోయి పందులు, దోమలు, ఈగలు వ్యాప్తి చెంది దుర్గంధం వెదజల్లుతున్నాయి. మున్సిపాలిటి అధికారులు, సిబ్బంది వీధులను ఎప్పుడూ వస్తారో అని ఆశగా ఎదురుచూడడమే తప్ప... మున్సిపాలిటి సిబ్బంది వచ్చి వీధులను శుభ్రం చేసిన పాపాన పోలేదు. చెత్తకుప్పలు.. రోజుల తరబడి నిల్వ ఉండడంతో ఈగలు, దోమలు వృద్ధి చెందుతూ ప్రజల ఆరోగ్యాలను పాడుచేస్తున్నాయి. మరోపక్క డ్రైనేజీలలో ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం పడడంతో మురుగునీరు పోయే అవకాశం లేక నిల్వ ఉండడంతో భరించలేని దుర్వాసన వెదజల్లుతున్న కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లిన పాపాన పోలేదు. ఈ డ్రైనేజీలో మురుగునీరు నిల్వ ఉండ



డంతో పందులు కూడా స్వైర విహారం చేస్తున్నాయి. ఈ కాలనీలలో నడవాలంటే ముక్కు మూసుకుని నడవాల్సిన దుస్థితి ఏర్పడింది. మంచినీరు రాక కాలనీ వాసులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నా.. అధికారులకు ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు కాలనీల్లో నీరు పైప్ లైన్లు పగిలిపోయి నీరు వృధాగా పోతున్నా.. అధికారులు స్పందించడం లేదని, నీళ్ళు ఎప్పుడు వస్తాయోనని ఆశగా ఎదురుచూస్తున్నామని ప్రజలు వాపోతున్నారు. ఇదిలా ఉంటే కాలనీలలో రహదారి వెంబడి ముళ్ళ పొదలు పెరిగి ప్రయాణానికి అసౌకర్యంగా ఉన్నాయని, కనీసం ముళ్ళ పొదలనైనా తొలగిస్తారని చూస్తే అవి కూడా తొలగించడం లేదు. ఈ ముళ్ళ పొదలు రోడ్లపైకి చొచ్చుకుని రావడం వల్ల ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు ప్రమాదాలకు కారణమవుతున్నాయని పలువురు వాహనదారులు పేర్కొంటున్నారు. ఒకటి కాదు, రెండు కాదు.. ఎన్నో సమస్యలు అన్నీ కాలనీల్లో కొట్టుమిట్టాడుతున్నా.. సమస్యలపై ఫిర్యాదులు చేసిన మున్సిపల్ అధికారులు స్పందించడం లేదన్నారు. మణుగూరు మున్సిపాలిటికి ఏ కమీషనర్ వచ్చిన కొత్తలో మాత్రం పట్టణ ప్రధాన రహదారిపైనే పనులు నిర్వహిస్తారు.. కానీ కాలనీల్లో ఎందుకు పనులు నిర్వహించడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నా.. మున్సిపాలిటి అధికారులు నోరుమెదపకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. వీధుల్లో లైట్లు ఉండవు.. మంచినీరు రావు.. డ్రైనేజీల్లో పారిశుధ్యం ఉండదు.. ఇదేనా మణుగూరు మున్సిపాలిటి అభివృద్ధి అంటూ కాలనీవాసులు ఆక్రోశం వెల్లగక్కుతున్నారు. మున్సిపాలిటి పరిధుల్లో జిల్లా పరిపాలన అధికారి, మంత్రి, ఎమ్మెల్యే పర్యటనలు ఉన్నాయంటే మాత్రం అప్పటికప్పుడు మున్సిపాలిటి అధికారులు ఆ కాలనీలను బొమ్మలాగా తయారు చేస్తారంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎవరైనా వచ్చినప్పుడే అభివృద్ధా... ? ఎవరు రానప్పుడు.. మా కాలనీలు కనబడవా.. అంటూ కాలనీ వాసులు అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించినా.. మాకేమి పట్టదంటూ అధికారులు నిశ్శబ్దంగా వ్యవహరిస్తారు. ఏది ఏమైనప్పటికీ... మణుగూరు మున్సిపాలిటి పరిధిలోని పలు కాలనీలను పారిశుధ్య పనులు ఎప్పుడు నిర్వహిస్తారో... ప్రజలకు దుర్గంధం వాసనల నుండి ఎప్పుడు విముక్తి కలిగిస్తారో వేచి చూడాలి

## అయోధ్యలో కామేపల్లి భక్తబృందంచే రామనామ సప్తహం



ప్రజాపక్షం/కామేపల్లి: మండల కేంద్రమైన కామేపల్లికి చెందిన అవదూతేంద్ర భక్త మండలి ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్‌లోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన అయోధ్య రామ మందిరంలో ఏడు రోజుల పాటు హరే రామ నామ సంకీర్తన సప్తహం నిర్వహించేందుకు అవకాశం లభించిందని సప్తమోక్షపురునిలో భాగంగా అయోధ్యలో భక్త మండల అధ్యక్షులు కొట్టుపర్తి శివాజీ నేతృత్వంలో సుమారు 100 మందికి పైగా భక్తులు దేశంలో ప్రముఖ దేవాలయం అయిన అయోధ్యలో ఏడు రోజుల పాటు హరే రామ నామ సంకీర్తన రామాయణ ప్రవచనం హనుమాన్ చాలీసా పారాయణంతో పాటు అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు సంకల్పించారు. దీంతో అయోధ్యకు చేరుకున్న భక్త బృందం అత్యంత వైభవంగా భగవాన్ నామ సంకీర్తన సప్తహాన్ని ప్రారంభించి నిర్వహిస్తున్నారు. తమకు అయోధ్య రామ దర్శన భాగ్యంతో పాటు రామనామ సంకీర్తన చేసేందుకు అవకాశం కల్పించిన మందిర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ, కేశగాన్ని నాగయ్య, బండి శ్రీనివాస్, రఘుకుమార్, వనం సూర్యప్రకాశ్, సాయికుమార్, జక్కుల మనోజ్, మేకల నాగేష్, తిరుపతయ్య, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్‌పిఎస్‌ఎస్ అశ్వాపురం వైజ్ఞానిక సందర్శన



ప్రజాపక్షం/అశ్వాపురం: పిఎంశ్రీ స్కూల్స్ ఎక్స్పోజర్ విజిట్‌లో భాగంగా ఈ సంవత్సరం అశ్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థినీ విద్యార్థులను వైజ్ఞానిక సందర్శనకు తీసుకువెళ్లామని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యోగితా వేణి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈసందర్శన నిమిత్తం శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మోతుగూడెం తీసుకెళ్లామని అక్కడ లోయర్ సీలేర్ హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ హౌస్‌ను సందర్శించి హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ఎలా జనరేట్ అవుతుందనే విషయం అక్కడ సిబ్బంది ద్వారా విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. అనంతరం పొల్లూరు వాటర్‌ఫాల్స్‌ను సందర్శించి, విద్యార్థిని విద్యార్థులకు సందర్శనా నిమిత్తం వారి అనుభవాలను నెమరు వేసుకొని ఉత్సాహంగా ఉల్లాసంగా సందర్శనను ముగించుకొని రావడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మెరుపులేని మిరప..!



-తెగుళ్ళతో తగ్గిన పంట దిగుబడి
-మిర్చికి భారీగా తగ్గిన ధర
-పెట్టుబడి కూడా రానివైనం
-ఆందోళనలో అన్నదాతలు



ప్రజాపక్షం/పినపాక: మండల వ్యాప్తంగా మిర్చి కోతలు ప్రారంభమయ్యాయి. ఐదు నెలల క్రితం సాగుచేసిన మిర్చి మొదటి కోతలు ఆరంభమయ్యాయి. గతేడాది ఆగస్టు నెలలో సెప్టెంబర్ మొదటి వారంలో సాగుచేసిన మిర్చి తోటల్లో ఐదు నెలల వరకు ఎలాంటి చీడపీడలను ఆశించకుండా ఏపుగా పెరిగాయి. మంచి దిగుబడులు వస్తాయని రైతన్నలు ఎంతగానో ఆశపడ్డారు. కానీ మిర్చి పంటకు వరుసగా తెగుళ్లు మిరప రైతులను ఉక్కిరి బిక్కిరి చేశాయి. వాటిని కాపాడుకునేందుకు రైతులు పెట్టుబడులు విపరీతంగా పెట్టారు. వేసిన దగ్గర నుంచి కోతల వరకు పెట్టుబడులు భారీగా పెరిగాయి. మిరప సాగుకు మందులు, కూలీలు, విత్తనాలు అన్ని కలుపుకొని ఎకరానికి లక్షకు పైగా ఖర్చు వస్తుంది. పంట దిగుబడి తగ్గింది. దీనికి తోడు మిర్చి ధరలు పడిపోవడంతో పెట్టుబడి కూడా వెళ్ళని పరిస్థితి నెలకొంది. తెగులు సోకి తీవ్రంగా రైతులు నష్టపోయారు. దిగుబడులు మాత్రం ఎకరానికి 10 నుండి 12 క్వింటాలలోపే వస్తుండడం, దీనికి తోడు ధర కూడా తగ్గడంతో పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. మండలంలో అత్యధికంగా రైతన్నలు మిర్చి పంటనే పండిస్తారు. పండించిన పంటకు ధర కూడా స్థిరంగా లేకపోవడంతో రైతులు కలవరానికి గురవుతున్నారు. క్వింటా మిరప ప్రస్తుతం జెండా పాట ధర 14,000 లు ఉన్నప్పటికీ మార్కెట్‌లో మాత్రం క్వింటాకు రూ 11,500 వేలకు మించి కొనుగోలు చేయడం లేదు. క్వింటా మిరపకాయలు కోతలకు రూ 3000 ఖర్చు వస్తుంది. పెట్టుబడి కూలీల కోత ఖర్చులను కలిపితే సాగుచేసిన అప్పులు తీరే పరిస్థితి లేదని రైతన్నలు లబోదిబోమంటున్నారు. ఇది ఇలా ఉండగా రైతులకు తోడు కల్లాలు, కోల్డ్ స్టోరేజ్ లో మిర్చి స్టాక్ పెట్టిన వ్యాపారులకు సైతం నష్టం ఎదురవుతోంది. గత ఏడాది మిర్చి మంచి ధర ఉండడంతో కోల్డ్ స్టోరేజ్‌ల నిర్వాహకులు పాటు బ్యాంక్ రుణంతో పాటు రైతులకు చేబదులుగా నగదు ఇచ్చారు. కానీ నాటికి, నేటికి ధరలో సగం తేడా ఉండటం తీసుకున్న రుణాలపై వడ్డీలు నిలువ చేసిన బస్తాలకు అద్దె, ఎగుమతి, దిగుమతి తదితర ఖర్చులు కలిపి క్వింటాకు 11 వేల నుంచి 14 వేలు నష్టం వస్తోంది. కాగా, కొందరు రైతులు నిల్వ చేసిన సరుకులను అమ్ముకుంటే వచ్చే డబ్బు పోను కోల్డ్ స్టోరేజీల యజమాన్యాలకు తిరిగి చెల్లించాల్సిన పరిస్థితి ఎదురవుతోందని చెబుతున్నారు. ప్రభుత్వం పండించిన పంటకు స్థిరంగా గిట్టుబాటు ధర కల్పిస్తే కొంతమేరకైనా బయటపడతామని రైతులు ఆశిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గిట్ల గిట్టుబాటు ధర కల్పించాలని అన్నదాతలు కోరుతున్నారు.

### మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి : పొనగంటి పున్నారావు, చింతల బయ్యారం గ్రామం



నేను మిర్చి పంట 4 ఎకరాలు సాగు చేశాను. మిర్చి మొదటి కోత కోశాను. ఇప్పటి వరకు లక్షల్లో పెట్టుబడి పెట్టాను. పంట బాగున్నప్పటికీ, ఇంకా చాలా పెట్టుబడి పెట్టాలి. కానీ ప్రస్తుతం ఉన్న మార్కెట్‌లో మిర్చి ధర లేదు. మార్కెట్ తీసుకువెళ్లిన బెస్ట్ క్వాలిటీ మిర్చి రూ. 12,500 మాత్రమే ధర పలికింది. పంట నాణ్యత ఉన్నా, వ్యాపారులు మంచి ధర పెట్టడం లేదు. ప్రభుత్వం మిర్చి రైతులను ఆదుకోవాలి కోరుతున్నాను.

## శ్రీ భవాని లింగమంతుల జాతర కరపత్రాల ఆవిష్కరణ



ప్రజాపక్షం/మణుగూరు: ఈ నెల 16, 17, 18 వ తేదీలలో జరిగే శ్రీ భవాని లింగమంతుల జాతర సందర్భంగా సోమవారం పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జాతర కార్యక్రమాల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న మౌలిక సదుపాయాలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ జాతర పినపాక నియోజకవర్గ మిగతా అనేక ప్రాంతాల నుండి సుమారుగా 20 నుండి 25,000 మంది భక్తులు వస్తుంటారు. ఇక్కడ మంచి భక్తుల రాకపోకలకు తగిన రహదారి సౌకర్యం లేకపోవడం అదే విధంగా అటవీ ప్రాంతం కావడంతో అక్కడ మంచినీటి సౌకర్యం, కరెంటు సదుపాయాలు లేకపోవడం వల్ల భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గుడి ప్రదేశాల్లో వేసినటువంటి బోర్లు పనిచేయకపోవడంతో ఇంకా అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నది అని ఆలయ కమిటీ వారు వారిని కోరగా సింగరేణి కాలరీస్ నుండి మరియు మండల పరిషత్ అధికారులతో మాట్లాడి అక్కడ తగినన్ని సదుపాయాలు చేకూర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాను లింగమంతుల జాతర కార్యనిర్వాహణా కమిటీ అధ్యక్షులు మధ్య పెద్దిరాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి మంగి మల్లికార్జున్ యాదవ్, కమ్మాల వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గించాలి



ప్రజాపక్షం/కామేపల్లి: విద్యుత్ శాఖలో పని చేస్తున్న ఉద్యోగులపై పని భారం ఎక్కువగా ఉందని నూతన రిక్రూట్మెంట్ చేపట్టి పని ఒత్తిడిని తగ్గించాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం 327(ఐఎన్టియుసి) ఖమ్మం జిల్లా అధ్యక్షులు మందపాటి సత్యనారాయణరెడ్డి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. మండలంలోని కొత్త లింగాల విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు సోమవారం యూనియన్ జెండాను ఆవిష్కరించిన అనంతరం ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఆ సంఘం ఖమ్మం డివిజన్ జనరల్ బాడీ సమావేశంలో సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ శాఖలో పని చేస్తున్న ఉద్యోగులందరికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఆర్టిజన్లకు ఏపీఎస్ఈబి రూల్స్ కల్పించాలని కోరారు. అన్ మ్యాండ్ వర్కర్స్‌ను ఆర్టిజన్లుగా గుర్తించాలని సబ్ స్టేషన్‌లో ఆపరేటర్లను నియమించాలని సూచించారు. ఈకార్యక్రమంలో మరో అతిథిగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ ఉద్యోగులతో పాటు ఉద్యోగులందరికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం కొత్త లింగాల సబ్ డివిజన్ అధ్యక్షులుగా బోడ మంగ్యాజీ, ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్‌ను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి సీతారాం గోపాల్, జిల్లా కోశాధికారి ఆర్ సత్యనారాయణ, ఖమ్మం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ నాగేంద్ర కుమార్, వి యుగేందర్, రూరల్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కే దావూద్, జి రామారావు, అన్‌మ్యాండ్ జిల్లా అధ్యక్షులు ఎన్ వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు వేణుమాధవ్ తదితరులు పాలగొన్నారు.

## ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్న పాయం



ప్రజాపక్షం/మణుగూరు: దుమ్ముగూడెం మండలం దుమ్ముగూడెంలో ముత్యాల మ్మ తల్లి అమ్మవారి 23వ జాతర సందర్భంగా సోమవారం పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కుటుంబ సమేతంగా ముత్యాలమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, అర్చకులు ఎమ్మెల్యేను సాదరంగా ఆహ్వానించి, శాలువాతో సత్కరించారు.

## బదిలీ ఎంపీడీవోకు ఘన సన్మానం



ప్రజాపక్షం/పినపాక: ఎంపీడీవోగా విధు లు నిర్వహించి బదిలీపై ఖమ్మం వెళ్లిన రామకృష్ణను ఘనంగా సన్మానించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తహాశీల్దార్ అద్దంకి నరేష్, పినపాక ఎంపీడీవో సునీల్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఏపీఓ వీరభద్రస్వామి ఘనంగా సత్కరించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఆయన మండలంలో చేసిన సేవలు అభినందనీయమన్నారు. అధికారులందరూ ఆయనతో గల అనుబంధాన్ని, అతను అందించిన సేవల గురించి కొనియాడారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ మండల ప్రజల సహకారం మరువలేదని అన్నారు. అధికారులకు బదిలీలు సర్వసాధారణం అన్నారు. సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ సెక్రటరీలు, పంచాయతీ సిబ్బంది, కార్యాలయం సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏడీప తాతారావు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో సెక్యూరిటీ గార్డ్లకు శిక్షణ తరగతులు



ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ : సోమవారం నుండి వారం రోజుల పాటు జరిగే యస్ పిసి డ్రిల్ పిటి ఇన్ స్ట్రక్టర్ శిక్షణా తరగతుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా చందా లక్ష్మి నారాయణ, జనరల్ మేనేజర్ సెక్యూరిటీ హాజరై సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యం అని, మనం క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నపుడే మనకు గుర్తింపు వస్తుందని, డ్రిల్ పిటి ఇన్ స్పెక్టర్ శిక్షణ భవిష్యత్తులో చాలా ఉపయోగకరమైనదని, ఈ శిక్షణ వలన యస్ పిసి సెక్యూరిటీ సిబ్బంది క్రమశిక్షణతో డ్రిల్ ఫిజికల్ ట్రైనింగ్ చేస్తూ, తమ శారీరక, మానసిక ధారుడ్యం పెంపొందించుకొని అందరు తమ విధులను సక్రమంగా నిర్వహించేందుకు దోహదం చేస్తుంది అని, యస్ పిసి విభాగము పటిష్టంగా ఉండేందుకు కావలసిన అన్ని రకాల చర్యలు, యస్ పిసి ట్రైనింగ్ సెంటర్ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు యాజమాన్యం అందిస్తుంది అని, కావున సెక్యూరిటీ సిబ్బంది అందరు మెరుగైన వృత్తి నైపుణ్యంతో, అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులు, స్థలాలను పరిరక్షించాలని, సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.నారాయణరెడ్డి, ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్, జి.భాస్కర్ రెడ్డి, జమేదార్, ట్రైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## టియుసిఐ జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయండి



ప్రజాపక్షం/జూలూరుపాడు: ఫిబ్రవరి 16న కొత్తగూడెం పట్టణంలో ఉర్దూ ఘర్ నందు జరుగుతున్న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియూసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని టియూసిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఏడులాపురం గోపాలరావు పిలుపునిచ్చారు. సోమవారం జూలూరుపాడు బస్టాండ్ ఆటో అడ్డా వద్ద కార్మికుల తో కలిసి కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం గోపాలరావు మాట్లాడుతూ సంఘటిత అసంఘటిత కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల సవాళ్లను టియూసిఐ ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ ఉద్యమిస్తుందని, జిల్లాలో సింగరేణి మున్సిపల్ విద్యుత్ గ్రామపంచాయతీ హమాలీ మోటార్, ఆటో, అంగన్‌వాడి, ఆశ, మిడ్ డే మిల్స్, కె.జి.బి.వి.హాస్టల్ కార్మికులు, గ్రామ దీపికలు మెప్మా తదితర రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం టియూసిఐ పోరాడుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రాయల సిద్దు, మురళి, సతీష్, వెంకటేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల అభ్యున్నతికి ప్రణాళికబద్ధంగా చర్యలు

**-కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : దివ్యాంగుల అభ్యున్నతికి ప్రణాళికబద్ధంగా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు తమ సమస్యలు తెలుపుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి వినతి పత్రం సమర్పించారు. ఖమ్మంజిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నందు ఆటో స్టాండ్ ఒకే సంఘానికి కాకుండా వివిధ సంఘాలకు లేదా టెండర్ రూపంలో ఇచ్చేవిధంగా ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో బిజీ సెంటర్లలో స్త్రీ టీ స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని పేద, దివ్యాంగ మహిళలకు కూడా టీ స్టాల్స్‌ను కేటాయిస్తామని వివరాలు అందించాలని సూచించారు. దివ్యాంగుల కుటుంబ పరిస్థితులను, స్థితిగతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నూతనంగా అందించే ఇందిరమ్మ ఇండ్లలో కూడా దివ్యాంగులకు ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ద్వారా వివిధ వారీగా ప్రతి అర్హునికి సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. స్వయం ఉపాధి క్రింద యూనిట్ల ఏర్పాటుకు ఆసక్తి గల దివ్యాంగుల పేర్లు, దరఖాస్తులు అందించాలని మహిళలు ఎవరైనా ఉంటే మహిళా శక్తి క్రింద అందిస్తామని పురుషులకు ఇతర పథకాల క్రింద బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. స్వయం ఉపాధి యూనిట్ల గ్రౌండింగ్ కంటే



ముందు దివ్యాంగులు ఏర్పాటు చేసే వ్యాపారం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లాలో మహిళా శక్తి క్రింద మహిళలకు వ్యాపారాలు చేయడం పట్ల శిక్షణ అందిస్తున్నామని ఆసక్తి గల దివ్యాంగులు ఉంటే వారికి కూడా లాభసాటిగా వ్యాపారం చేయడం, అవసరమైన అనుమతులు, పెట్టుబడి, మార్కెటింగ్ తదితర అంశాలపై శిక్షణ అందించేందుకు చర్యలు చేపడతామన్నారు. కలెక్టరేట్ వద్ద దివ్యాంగుల కోసం ర్యాంపు ఏర్పాటు చేశామని వారి సహాయార్థం ప్రత్యేకంగా సిబ్బందిని సైతం నియమించడం జరిగిందన్నారు. నగరంలో వచ్చే మాల్స్, ఇతర నిర్మాణాలకు కూడా ర్యాంపులు ఉంటేనే అనుమతులు జారీ చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లాఅధికారులు,దివ్యాంగులు పాల్గొన్నారు.

# ప్రియదర్శినిలో వర్క్‌షాప్ ప్రారంభం

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్‌: ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని పెద్దతండలో గల ప్రియదర్శిని మహిళ కళాశాలలో ఏఐఎంఎల్, డేటా సైన్స్‌పై ఐదు రోజుల వర్క్‌షాప్‌ను ఆర్‌డిఓ సౌజన్యంతో సోమవారం వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు మాట్లాడారు...దినదినం సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతుందని, దానిని తెలుసుకునేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఐఓ సంస్థ ప్రతినిధి నామ కార్తీక్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. గోపాల్, అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, కళాశాల సిఎస్‌సి విభాగాధిపతి ఇంజమ్ నరసింహారవు, సిఎస్ఎంఎఐడి విభాగాధిపతి ఎం వెంకటేశ్వరరావు, ఈసీఈ విభాగాధిపతి దాసరి రమేష్, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ పి. విజయలక్ష్మి , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# వారబంధీ సడలించి పంటలకు సాగునీరు అందించాలి

ప్రజాపక్షం/వైరా: సాగర్ జలాల సరఫరాలో వారబంధి సడలించి బిబిసి పరిధిలో చివరి ఆయకట్టు పంటలకు సాగునీరు అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి వైరా మండలం గొల్లెనపాడు గ్రామంలో జరిగిన రైతు సంఘం సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ బోనకల్ బ్రాంచి కెనాల్ వల్లాపురం, అప్పగుర్తి మేజర్, మైనర్ల పరిధిలో చివరి భూములకు సాగునీరు అందక పంటలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందని, ఒకేసారి ఎండలు తీవ్రత పెరగడంతో సాగునీరు అవసరం పెరిగింది అన్నారు. వారబంధి వలన సాగర్ ఆయకట్టు పరిధిలో చివరి భూములకు సాగునీరు అందడం లేదని వారబంధి సడలించి ఆయకట్టు పరిధిలో చివరి భూములకు సాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, నాయకులు అమరనేని వెంకటేశ్వరరావు,నల్లమోతు వెంకటనారాయణ, గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు వెంపటి రాజా, ఆళ్ళ శ్రీనివాస్, చంద్ర ప్రసాద్, రాజేంద్రప్రసాద్, కంచర్ల శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, బల్లమంతుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సత్తా చాటిన టాలెంట్ విద్యార్థులు

ప్రజాపక్షం/సత్తుపల్లి: పట్టణంలోని సిద్ధారం రోడ్డులో గల టాలెంట్ స్కూల్ విద్యార్థులు జీకే, టాలెంట్ టెస్ట్, స్పెల్ బి, కరాటే పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించి షీల్డ్, గోల్డ్ మెడల్స్ అందుకుని సత్తా చాటారు. పాఠశాలలో సోమవారం జరిగిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు మాట్లాడుతూ 12వ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ 2025 లో స్పేరింగ్ విభాగంలో ప్రథమ స్థానాన్ని జాన్ వెస్లీ, స్పేరింగ్, కట్టా విభాగాలలో ధారావత్ హర్షిత్ ప్రథమ స్థానం, జీకే టాలెంట్ టెస్ట్ లో బొల్లోజు సాత్విక్ సాయి సంపత్ ప్రథమ స్థానాన్ని, షేక్ వసీం అక్రమ్ ద్వితీయ స్థానాన్ని, చిన్నంశెట్టి లాస్యశ్రీ తృతీయ స్థానాన్ని, స్పెల్ బి పోటీలలో కొడాలి సుస్మిత ప్రథమ స్థానం, ముప్పాల కావ్య ద్వితీయ స్థానం, కొట్టే మౌనిషా తృతీయ స్థానం, వాడపల్లి రష్మీ కన్సోలేషన్ బహు



మతి సాధించి షీల్డ్, గోల్డ్ సిల్వర్ మెడల్స్ అందుకున్నారన్నారు. ఘనవిజయం సాధించిన విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపాల్ పులి అరుణ, స్కూల్ ఇన్చార్జి శంకర్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో టాలెంట్ స్కూల్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతుల ప్రదానం

ప్రజాపక్షం/కరకగూడెం: మండల పరిధిలోని భట్టుపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం మోహన్‌బాబు, కరకగూడెం మండల విద్యాశాఖ అధికారిణి జి. మంజుల ఆధ్వర్యంలో ఎఫ్ఎల్ఎన్ బాల మేళ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 12 ప్రాథమిక పాఠశాలల నుండి 120 మంది విద్యార్థులు, 17 మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో ఉన్న సామర్థ్యాలను వెలికితీసే విధంగా వివిధ రకాల కార్యక్రమాలను విద్యార్థులచే నిర్వహించారు. మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు హెచ్ఎం అందజేశారు.

# పంచాయతీలకు 246 పోలింగ్ కేంద్రాలు

**ఎంపిటీసిలకు 107 పోలింగ్ కేంద్రాలు**

ప్రజాపక్షం/ముదిగొండ : స్థానిక ఎన్నికలకు సంబంధించి మండలంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపిడిఓ శ్రీధర్ స్వామి తెలిపారు. సోమవారం మండలంలోని ఆయా గ్రామాల్లో డ్రాఫ్ట్ ఓటర్ల ముసాయిదా జాబితాను పెట్టారు. ఆ తరువాత ఓటర్ల జాబితా ప్రక్రియను ఆయన మండల పరిషత్ కార్యాలయంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తామంతా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. మండలం లో 17 ఎంపిటీసిలకు గాను 107 పోలింగ్ కేంద్రాలను పంచాయితీలకు గాను 246 పోలింగ్ కేంద్రాలను ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కాగా ఎంపిటీసిలకు మండల కేంద్రం లో ఐదు ప్రభుత్వ కార్యాలయాల్లో నామినేషన్ల కేంద్రాలను గుర్తించినట్లు ఆయన చెప్పారు. అదే విధంగా పంచాయతీ పాలక వర్గాలకు సంబంధించి 9 నామినేషన్ల కేంద్రాలను గుర్తించినట్లు ఆయన వివరించారు. మండలం లో ఎంపిటీసిలు, సర్పంచ్ లకు




సంబంధించి రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు ఎంపిక ప్రక్రియ పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. మండలం లో ఎంపిటీసిలు, సర్పంచ్ లు ఎన్నికల ప్రక్రియ కు సంబంధించి పూర్తి చేసి ఎన్నికల కు సిద్ధం గా ఉన్నామని ఈ సందర్భంగా ఎంపిడిఓ శ్రీధర్ స్వామి పేర్కొన్నారు.

# ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడి డ్రైవర్ మృతి

ప్రజాపక్షం/ ఎర్రుపాలెం : మండలంలోని మీనవోలు గ్రామ సమీపంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ డ్రైవర్ తాను నడిపే ట్రాక్టర్ కిందపడి మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై పి.వెంకటేష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా మైలవరంకు చెందిన వేముల లక్ష్మయ్య(45) సోమవారం ఉదయం ట్రాక్టర్ నడుపుకుంటూ ఎర్రుపాలెం నుండి మధిర వెళ్లే క్రమంలో మీనవోలు సమీపంలో ట్రాక్టర్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న మట్టి కుప్పను ఎక్కడంతో డ్రైవింగ్ సీట్లో ఉన్న లక్ష్మయ్య ఎగిరికింద పడటంతో ట్రాలీటైర్ తన మీదగా పోయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# రాజకీయ పార్టీలు సహకరించాలి

ప్రజాపక్షం/భద్రాచలం : భద్రాచలం, సారపాక పంచాయితీల్లో పోలింగ్ కేంద్రాలు గుర్తింపు, ఆమోదం, అభ్యంతరాల స్వీకరణపై జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు సహకరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన అన్నారు. సోమవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం జనవరి 30న విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం భద్రాచలం, సారపాక గ్రామపంచాయితీల్లో పోలింగ్ కేంద్రాలు గుర్తింపు, ఆమోదం, అభ్యంతరాలు ఈ నెల 13 వరకు పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు చూడాలన్నారు.



భద్రాచలం గ్రామపంచాయితిలో 41 వేలు 08 మంది ఓటర్లకు గాను 60 పోలింగ్ కేంద్రాలు, సారపాక గ్రామపంచాయితీలో 19045 మంది ఓటర్లకు గాను 36 పోలింగ్ కేంద్రాలు గుర్తించినట్లు తెలిపారు. 11వ తేదిన మండలస్థాయిలో రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు. అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా స్థానిక ఎంపిడిఓలకు 12వ తేదిన ఇవ్వాలని, పరిశీలించి 14వ తేదిన తుది జాబితా విడుదల చేస్తామన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ నాగలక్ష్మి, జిల్లా పంచాయితీ అధికారి చంద్రమౌళి, కాంగ్రెస్, సిపిఐ, బిఆర్ఎస్, సిపిఎం పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

ప్రజాపక్షం/భద్రాచలం : ప్రజావాణిలో వచ్చిన ప్రతీ దరఖాస్తుకు పరిష్కార మార్గాన్ని చూపాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసిలో నిర్వహించిన ప్రజావాణికి హాజరైన ఆయన జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల అందించిన దరఖాస్తులను స్వీకరించారు. వాటిని పరిశీలించి సంబంధిత అధికారులకు బదలాయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చిన ప్రతీ దరఖాస్తును ప్రత్యేక రిజిష్టర్‌లో నమోదు చేయాలని, అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని, పరిష్కారానికి నోచుకోని వాటిపై సమగ్ర నివేదికలు ఇవ్వాలన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కరిస్తామని నమ్మకంతో అధికారుల వద్దకు వస్తారని, అందుకు అంతా చిత్తశుద్ధితో పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.



# వెదురు సాగు చేసే రైతుల ఇంట సిరుల పంట




## జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** వెదురు సాగు చేయడం వల్ల రైతుల ఇంట సిరుల పంట పండినట్టేనని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం మినీ సమావేశ మందిరంలో ఇండస్ట్రీ క్రాఫ్ట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చండ్రుగొండ, ములకలపల్లి గుండాల, మండలాల ఏపిఎంలు, ఏపీవోలు, సీసీలు, ఎఫ్ పిసీలు, వివో ఏసీలు అటవీ శాఖ సిబ్బంది కి వెదురు పెంపకం పై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 6 లక్షల 18 వేల వెదురు సాగు లక్ష్యం ని కచ్చితంగా చేరుకోవాలని అందుకుగాను ఇండస్ట్రీస్ క్రాఫ్ట్ ఫౌండేషన్ వారు మన జిల్లాలో వెదురు సాగు చేయడానికి సులభమైన పద్ధతులు, వివిధ రకాల వెదురు సాగు, వెదురు సాగు వల్ల ఉపయోగాలు, వెదురు ఉత్పత్తులు తదితర వాటి మీద రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మన జిల్లాలో చండ్రుగొండ, ములకలపల్లి గుండాల మండలాలలోని భూములు వెదురు సాగుకు ఎంతో అనుకూలమని, అదే విధంగా సాగుకు అవసరమైన నీటి వసతులు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఎవరైతే ఐదు ఎకరాల వ్యవసాయం చేస్తూ బోరు సౌకర్యం వున్నఅటువంటి రైతులు ఒక ఎకరం వెదురు సాగు చేపట్టే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులు వారికున్న భూముల్లో ఒక ఎకరం చిన్న రైతులు అర ఎకరం లోనైనా వెదురు సాగు చేపట్టాలని దాని ద్వారా రైతులు ఆర్థిక అభివృద్ధి చెందుతారు అన్నారు. మునగ, వెదురు సాగు అన్ని సమస్యలకు పరిష్కారమని కలెక్టర్ అన్నారు. మునగ సాగు ద్వారా స్వల్ప కాలంలోనే ఆదాయం సమకూరుతుందని, వెదురు సాగు ద్వారా ఎఫ్‌డిలా ఒక్కసారి పెట్టుబడితో నిరంతర ఆదాయం చేకూరుతుందన్నారు. వెదురు ను ఉపయోగించి కేవలం ఫ్లోరింగ్ ప్యానలింగ్ మాత్రమే కాకుండా ఇప్పుడు థర్మల్ విద్యుత్ కేంద్రాలలో బొగ్గు వినియోగంతో ఎక్కువ వాయు కాలుష్యం ఏర్పడుతుందని, దానికి బదులు వెదురు గుళికలు వినియోగించడం జరుగుతుంది అన్నారు. తద్వారా థర్మల్ విద్యుత్ కేంద్రాలకు భారీగా వెదురు గుళికలు అవసరం పడుతున్నాయని, ఈ అవసరమే వెదురు సాగును లాభాల బాటలో నడిపించనుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఉద్యానవన శాఖ అధికారి కిషోర్, ఇండస్ట్రీ క్రాఫ్ట్ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ రమ్య, డాక్టర్ శ్రీకాంత్, ఆపరేషన్ మేనేజర్లు అమృత, అక్షయ్, టెక్నికల్ మేనేజర్ కుసుమకుమారి, మూడు మండలాల అవి శాఖ అధికారులు, ఏపీఎంలు, ఏపీవోలు, సీసీలు, ఎఫ్‌పిసిలు, వివో ఏసీలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక బడ్జెట్

**-కార్పొరేట్‌కు పెద్దపీట వేసిన కేంద్రం**
**-ఏఐటీయుసి రాష్ట్ర కార్యదర్శి శింగు**




**ప్రజాపక్షం/ఖమ్మం :** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక వ్యతిరేక బడ్జెట్ అని రైతులు, కార్మికులు పేద, మధ్యతరగతి ప్రజలను పూర్తిగా విస్మరించారని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు ఆరోపించారు. గతంతో పోలిస్తే కార్మిక వర్గానికి బడ్జెట్‌లో నిధుల కేటాయింపు తగ్గిందని సంక్షేమానికి కేటాయింపులు ఉన్న ఖర్చు చేసే పరిస్థితి లేదని ఆయన తెలిపారు. ఏఐటియుసి ఖమ్మంజిల్లా సమావేశం సోమవారం స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మినారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శింగు నర్సింహారావు మాట్లాడుతూ కార్మిక సంక్షేమం కోసం వివిధ పథకాల ద్వారా రూ. 56వేల కోట్లు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం కేవలం రూ.20436 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. గతంతో పోలిస్తే కేటాయింపుల్లో ఏడువేల కోట్ల రూపాయలు తగ్గాయన్నారు. బడ్జెట్‌కు ముందు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పిన మాటలు బడ్జెట్‌లో ప్రతి ఫలించలేదని నర్సింహారావు తెలిపారు. వంద శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను నిలుపుదల చేయాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తుందన్నారు. సంక్షేమానికి నిధులు తగ్గించి సంపన్న వర్గాలకు, పెట్టుబడిదారులకు రాయితీలు ప్రకటించి సంపన్న వర్గాల పక్షపాతిగా మోడీ సర్కార్ మరోసారి నిరూపించుకుందని ఆయన తెలిపారు. మారిన పరిస్థితుల్లో ధరల పెరుగుదల, పెరిగిన జీవన వ్యయం నేపథ్యంలో ధరల నియంత్రణపై ప్రభుత్వం పట్టు కోల్పోయిందని ప్రైవేటు సంస్థలు కొనుగోళ్లు, అమ్మకాలను శాసిస్తున్నాయని ఆయన తెలిపారు. పోరాటాలకు సిద్ధం కావాలని పోరాటాలతోనే హక్కులు, సంక్షేమం అమలవుతుందని ఆయన తెలిపారు. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టగా సమావేశంలో కార్యనిర్వాహక అధ్యక్షులు రావి శివరామకృష్ణ, ఉపాధ్యక్షులు సిహెచ్ సీతామహాలక్ష్మి , నిమ్మటూరి రామకృష్ణ, సహాయ కార్యదర్శులు జాకీరుద్దీన్, రాంబాబు, పిల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్చికోతల సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/కొణిజర్ల :** మిరపపంట సాగుచేసిన రైతులు మిర్చి కోతల సమయంలో తప్పనిసరిగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కొణిజర్ల ఏఓ బాలాజీ తెలిపారు. పంట దిగుబడి నాణ్యత పెంచడానికి చెట్టుపై పండిన కాయల్ని ఎప్పటికప్పుడు కోసి ఆరబెట్టుకోవాలని కాయలు ఆరబెట్టుకునేందుకు పట్టాలు కాని సిమెంట్ ఫ్లోర్‌పై కాని ఆరబెట్టాలని నేరుగా మట్టినేలపై ఆరబెట్టుకోవద్దని తెలిపారు. కాయలు కోసేముందు సస్యరక్షణ మందులు పిచికారి చేయొద్దని పేర్కొన్నారు. రాత్రిసమయంలో మంచుబారిన పడకుండా కాలను పరదాలతో కప్పి ఉంచాలని తెలిపారు. తాలుకాయలను మచ్చకాయలను గ్రేడింగ్‌చేసి వేరు చేసి తేమలేని గోనె సంచుల్లో కాయలు నింపి తేమతగలకుండా వరిపొట్టు లేదా చెక్కబల్లలమీద గోడలకు దూరంగా నిల్వ ఉంచాలని తెలిపారు. అవసరమైతే శీతల గిడ్డంగుల్లో నిల్వ చేస్తే రంగు, నాణ్యత తగ్గకుండా లాభదాయకంగా ఉంటుందని వివరించారు. కాయలు నిగనిగలాడుతు మంచి రంగు ఉండాలంటే రసాయనాలను రంగులను వాడొద్దని తెలిపారు. ఈవిధమైన చర్యలు తీసుకొని రైతులు లాభదాయకంగా ఉండాలని పేర్కొన్నారు.

# సేవాలాల్ జయంతి పోస్టర్‌ను విడుదల చేసిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** లక్ష్మీదేవిపల్లి మండలం ఎదురుగడ్డ నందు బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి పోస్టర్‌ను వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ సోమవారం విడుదల చేశారు. ఈస ందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల17వ తేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లా బంజారా ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎదురుగడ్డ నందు జరగబోయే బోగ్ బండారో కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. బంజారా జాతి ఎంతో చరిత్ర కలిగిన జాతి అని, బంజారాల ఐక్యత కోసం అభివృద్ధి కొరకు బంజారా జాతికి దిశను నిర్దేశించిన మహోన్నతమైన శక్తి సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. ఈ కాఆర్యక్రమంలో బంజారా సంఘం నాయకులు లావుడ్యా ప్రసాద్, దేవిలాల్, బానోతు రమేష్, బాలు, నునావత్ రాంబాబు, శివ, సురేష్, జుంకిలాల్, లాలు, బానోతు దుర్గాప్రసాద్, లావుడ్యా వెంకటేష్, ఉపేందర్, బానోతు మోహన్, బట్టు అరుణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలి




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** సమాజాభివృద్ధిలో కమ్మ మహాజన సంఘం కీలక పాత్ర పోషించాలని ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన కమ్మ మహాజన సంఘం కమిటీ సభ్యులు సోమవారం మేయర్ పునుకొల్లు నీరజ సంఘం మాజీ అధ్యక్షులు కాటంనేని రమేష్, సంఘం నాయకులు పునుకొల్లు రాంబ్రహ్మం, బెల్లం వేణు తదితరులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో కమ్మ సంఘం సభ్యులు కీలకంగా ఉండాలన్నారు. ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగకుండా సంఘం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలన్నారు. ఐక్యంగా ఉంటూ సంఘాన్ని బలోపేతం చేయడంతో పాటు భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కొల్లు రఘు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చావా రాము, జాయింట్ సెక్రటరీ వజ్జా శ్రీనివాసరావు, కోలేటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# 19వ డివిజన్ సిపిఐ కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** సిపిఐ 19వ డివిజన్ నతూన కమిటీని ఎన్నుకున్నారు. ఖమ్మం కార్పోరేషన్‌లోని 19వ డివిజన్ సిపిఐ శాఖ మహాసభ సోమవారం సిద్ధి శ్రీనివాసరావు, వల్లబోయిన రమణ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు సిపిఐ నగర సహాయ కార్యదర్శి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ కార్యదర్శిగా కంపసాటి వెంకన్న, సహాయ కార్యదర్శిగా కాట్ల నర్సింహారావు, బెల్లంకొండ ప్రసాద్, 21 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అదేవిధంగా మహిళా సమాఖ్య నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా నారపోగు నాగమణి, అధ్యక్షులుగా గుండాల పద్మలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పగడాల మల్లేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నూతన కమిటీ కృషి చేయాలన్నారు. నిరంతరం డివిజన్లలో పర్యటించి ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పోరాటాలు సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వన్‌టౌన్ ఏరియా నాయకులు మాడుగుల నాగేశ్వరరావు,మాలకొండయ్య, మెంటెం రవి, శీలం నాగేశ్వరరావు, చీకటి బ్రహ్మం, ఉదయ్, కారం సామెలు, గాజుల గోపి, కృష్ణ, శ్రీరాముల దుర్గ, జ్యోతి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడల్లో సింధుకు కాంస్య పతకం



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** ఉత్తరాకాండ్ రాష్ట్రం లో జరగుతున్న జాతియ క్రీడలలో అథ్లెటిక్స్ 400 మీటర్ల రిలే విభాగం లో కొత్తగుడెం సింగేరేణి ఉమెన్స్ కాలేజీ లో డిగ్రీ చదువు తున్న మాలోత్ సింధు కాంచీ పథకాన్ని సాధించింది. సింధు తెలంగాణ రాష్ట్రానికి ప్రతినిత్యం వహిస్తు ఉంది. భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ మాలోత్ నరేశ్ లను జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామ రెడ్డి, రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరి కె.సారంగపాణి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యకులు డాక్టరు జి.యుగంధరెడ్డి, కార్యదర్శి రాజెందర్ ప్రసాద, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యకులు రాధా కృష్ణ కోశాధికారి బి.హనుమంత రావు, సింగరేణి ఉమెన్స్ కాలేజీ పిడి డాక్టరు సావిత్రి అభినందిచారు.

# ఘనంగా దయాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కారేపల్లి:** రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మేనల్లుడు మంత్రి క్యాంప్ కార్యాలయం ఇన్‌చార్జ్ తంబురి దయాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలను కారేపల్లి కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఇమ్మతి తిరుపతి రావు మాట్లాడుతూ కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకునీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన నేనున్నాంటూ అనునిత్యం అందుబాటులో ఉంటూ గొప్ప మనసున్న దయకరన్న జన్మదిన వేడుకలు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు, తోగర శ్రీను, డిగల ఉపేందర్, సురేందర్ మనియార్, గుగులోతు భీముడు, ఎండి యాకుబ్, శేరు(మాజిద్ పాషా), అడర్ల రామారావు, బోళ్ల రమేష్, గణేష్, సాగర్, బింద రమేష్, సౌండ్ వెంకటేశ్వర్లు, నరేష్, పప్పుల నిర్మల, మదన, మల్లేష్, ఆరెళ్ళ రవి, చక్రం నల్లపాడు శ్రీను, అచ్చు భాన్సి పాలగొన్నారు.

# తేళ్లూరు చిన్నమ్మకు సుధాకర్ నివాళి



**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండల పరిదిలోని కొత్తకాచారంలో తేళ్లూరి చిన్నమ్మ (58) అనారోగ్యంతో సోమవారం మృతిచెందింది. టిడిపి జిల్లా నాయకులు తాతా సుధాకర్ ఆమె మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సుధాకర్ మాట్లాడుతు చిన్నమ్మ ముఠామేస్త్రిగా పనిచేసి గ్రామంలోని రైతులకు మంచి సేవలందించారని తెలిపారు. గ్రామంలోని రైతులు, కూలీలతో కలిసిమెలిసి మంచి పేరుసంపాదించుకుందని పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతిచేకూరాలని కోతురుతన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాగేశ్వరరావు, మోదుగు చిన్నవెంకటి, పిడియాల శ్రీనివాసరావు, కొమ్మగిరి మురళి, రాముడు, లక్ష్మణుడు, బండారుపల్లి భాస్కర్‌రావు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# తునికాకు టెండర్ల జాప్యంపై ప్రభుత్వం స్పందించాలి

**-తక్షణమే ప్రూనింగ్ పనులు చేపట్టాలి**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా**



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల గిరిజనులకు, గిరిజనేతర పేదలకు రెండో పంటైన తునికాకు సేకరణపై జరుగుతున్న జాప్యంపై ప్రభుత్వం స్పందించి తక్షణమే టెండర్లు ఆహ్వానించి ప్రూనింగ్ పనులు చేపట్టాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్లో అయన మట్లాడుతూ తునికాకు సేకరణ ద్వారా ప్రభుత్వానికి కోట్లాది రూపాయల లాభాన్ని ఆర్జించిపెడుతున్న తునికాకు సేకరణకు టెండర్లు ఆహ్వానించి ప్రూనింగ్ పనులు చేపట్టాల్సి ఉండగా ప్రభుత్వం నేటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం సరైంది కాదన్నారు. మోడెం పనులు జాప్యం జరిగితే ఆకు నాణ్యత లోపించి ప్రమాదం ఏర్పడుతుందని పేర్కొన్నారు. అష్టకష్టాలు పడి, ప్రమాదపుటంచున ఆకు సేకరిస్తున్న కార్మికులకు గిట్టుబాటు ధర చెల్లించాల్సిన అవసరం ప్రభుత్వం ఉందని, యాభై ఆకుల కట్టకు రూ.మూడు రూపాయలు చెల్లించాలని, బకాయి బోనస్ తక్షణమే పూర్తి స్థాయిలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తునికాకు సేకరణ జాప్యంపై సంబంధిత శాఖ మంత్రికి లేఖ పంపినట్లు అయన తెలిపారు. జిల్లాలో తునికాకు సేకరణకు తక్షణమే టెండర్లు ఆహ్వానించి మోడెమ్ పనులు చేపట్టాలని తద్వారా ఏజెన్సీ గిరిజనులకు, గిరిజనేతర పేదలకు వేసవి పంట ద్వారా ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే సిపిఐ, ఏఐకెఎస్, బికెఎంయు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగులు వితరణ





**ప్రజాపక్షం/వైరా:** వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, సౌభాగ్యలక్ష్మి మనువడు ప్రణవ్‌సాయి మువ్వా మాధవి కృష్ణారావు దంపతుల కుమారుడు పుట్టినరోజు సందర్భంగా వైరా మండలం సోమవరం గ్రామంలో మండల ప్రజాపరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పిల్లలకు నోట్ పుస్తకాలు, బ్యాగులు ఎరేజర్స్ స్కేల్స్, పెన్నులు అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మా మనువడు పుట్టినరోజు విద్యార్థులకు చదువుకు సంబంధించిన సామాగ్రి అందజేయడం నాకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. మండలంలో అనేక పాఠశాలలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో మౌళిక సదుపాయాలు బెంచీలు, యూనిఫామ్, డ్రెస్‌లు, పిల్లలు కావాల్సిన ఆట వస్తువులు అందించామని తెలిపారు. వైరా లయన్స్‌క్లబ్ గత 18 సంవత్సరాలుగా అనేక మంది విద్యార్థిని, విద్యార్థులకు అండగా ఉంటూ వారి చదువులకు తోడ్పాటు అందించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి మరికంటి రాంగోపాల్, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, క్లబ్ సభ్యులు పులి కృష్ణార్జున్‌రావు, చెరుకూరి శ్రీనివాసరావు, కేతిని రామ్‌గోపాలరావు, వై.బుచ్చిరామారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.సత్యవతి, టీచర్లు డి.శ్రీదేవి, జాకీర్, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాపకాల పొదరిల్లు ఫొటోగ్రఫీ రంగం

**-మేయర్ పునుకొల్లు నీరజ**
**-ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ కమిటీ ప్రమాణ స్వీకారం**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జ్ఞాపకాల పొదరిల్లు ఫోటోగ్రఫీ రంగమని ఒక ఫొటోతో ఎన్నో జ్ఞాపకాలు గుర్తుకొస్తాయని ఖమ్మం కార్పోరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. సోమవారం భక్తరామ దాసు కళాక్షేత్రంలో ఖమ్మంజిల్లా ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మేయర్ పునుకొల్లు నీరజ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ రంగం సామాజిక మాధ్యమాలతో పాటు అనునిత్యం అందుబాటులో ప్రతి ఒక్కరి జ్ఞాపకాల పొదరిల్లుగా మారిందన్నారు. ఫోటో వర్తమానాన్ని, భవిష్యత్తును చూపే ఒక సాధనమన్నారు. ఫోటోగ్రఫీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆమె కోరారు. ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు మాట్లాడుతూ ఒక ఫోటో ఎన్నో జ్ఞాపకాలను, మధుర అనుభవాలను గుర్తుచేస్తుందని తెలిపారు. అటువంటి ఫోటోగ్రఫీ రంగానికి ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు మారగాని వెంకట్‌తో పాటు పాలక వర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కమర్తపు మురళి, రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌కె హుస్సేన్, కోశాధికారి మాధవరెడ్డి, రాష్ట్ర నాయకులు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, కన్నెగుండ్ల అశోక్, నాగరాజు దేవర, ఎడిట్ పాయింట్ రమేష్, పిన్ని కనకరావు, తిరుపతిరావు, కెఎస్ బాబా, అన్ని మండలాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో ఏన్కూరు విద్యార్థికి ద్వితీయ స్థానం



**ప్రజాపక్షం/ఏన్కూరు:** 12వ జాతీయ కరాటే పోటీల్లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ద్వితీయ స్థాయిలో రాణించింది. జిల్లాస్థాయి పెనుబల్లిలో ఆదివారం జరిగిన అండర్13 విభాగంలో ఏన్కురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 7వ తరగతి విద్యార్థిని రమ్యకృష్ణ అత్యంత ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థాయిలో బహుమతి పొందింది. గత మూడు నెలలుగా పాఠశాలలో కరాటేలో శిక్షణ పొంది ద్వితీయ స్థాయిలో గెలుపొందిన సందర్భంగా పలువురు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరాకుల సైదయ్య, ఉపాధ్యాయులు రాంబాబు, పుల్లయ్య, శంకర్‌రావు, కస్తూరి, వీరయ్య, భీమ్‌సింగ్, కోచ్ మాధవి విద్యార్థినిని అభినందించారు.

# కలెక్టరేట్ ఎదుట కార్మికుల నిరసన



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** ఉమ్మడి లక్ష్మీదేవిపల్లి గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనాలు పెంచాలని, జీవో నెంబర్ 51 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ఎదుట అఖిలపక్షం నాయకులు ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి లక్ష్మీ దేవిపల్లి గ్రామపంచాయతీ నుండి విడిపోయిన శ్రీనగర్ కాలనీ, సంజయ్‌నగర్, ప్రశాంత్‌నగర్, లోతువాగు, లక్ష్మీ దేవిపల్లి, అశోక్‌నగర్ కాలనీ గ్రామపంచాయతీ వర్కర్స్ సిబ్బంది గత 20 సంవత్సరాల నుండి గ్రామపంచాయతీల్లో పారిశుధ్య కార్మికులుగా పనిచేసుత్నారు. వీరికి గత పాలకవర్గం తీర్మానాల మేరకు కేటగిరీల వారీగా రూ.12వేలు నుండి రూ.17వేలు వరకు ప్రతినెల వేతనంగా పొందుతున్నారని పాలక వర్గం ముగిసిన తర్వాత కొన్ని చిన్న పంచాయతీలు ఆర్థికంగా వెనుకబాటు వలన కార్మికులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేకపోవడంతో ఒక్కొక్కరికి సుమారు 10 నెలలు, 5 నెలలుగా వేతన బకాయిలు ఉన్నందున ఈ మధ్య రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు నేరుగా కనీస వేతనంగా జీవో నెంబర్51 ప్రకారం ఒక్కొక్క కార్మికుడికి రూ.9500లు చొప్పున వేతనం చెల్లిస్తున్నారని తెలిపారు. 51 జీవోని రద్దు చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, వేతనాలు పెంచాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేశ్ వి.పాటిల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు లగడపాటి రమేష్, ధనుంజయ్, జర్పుల మురళి, బిఆర్‌ఎస్ ఆయకులు అన్వర్‌పాషా, వినోద్, రజాక్, నవతన్, చంద్రశేఖర్, సిపిఎం నాయకులు భూక్యా రమేష్, నాగేశ్వరరావు, వాసం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# జాయింట్ వీల్‌ను దక్కించుకున్న నర్సింహారావు



**ప్రజాపక్షం/ మధిర :** మధిర పట్టణంలో వేంచేసియున్న శ్రీ మృత్యుంజస్వామి దేవాలయం నందు ఈనెల 26న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఐదు రోజుల పాటు జరిగే జాతర సందర్భంగా వేలం పాటను తహశీల్దార్ రాళ్లబండి రాంబాబు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ బహిరంగ వేలం పాటలో స్థానిక హనుమాన్‌కాలనీకి చెందిన మొగిలి నర్సింహారావు రూ.23.70లక్షలకు జాయింట్ వీల్ ఏర్పాటుకు వేలం పాటలో దక్కించుకున్నాడు. అలాగే కొబ్బరి చిప్పల కోసం జరిగిన వేలం పాటలో రూ.31వేలకు కృష్ణాజిల్లా పెనుగంచిప్రోలకు చెందిన ఎన్.రామారావు దక్కించుకున్నాడు. లడ్డుప్రసాదం, పులిహోర ప్రసాదం విక్రయం వేలం పాటలో ఎవరూ పాల్గొనక పోవటంతో వేలం పాటను వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కొత్తూరు జగన్మోహన్‌రావు, ఆలయ సిబ్బంది, టెండర్ దారులు తదితరులు పాల్గొన్నారు.

# టాలెంట్‌టెస్టులో టివిఎం విద్యార్థులు ప్రతిభ







**ప్రజాపక్షం/ మధిర :** మధిర టివిఎం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లాస్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్టులో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా మొదటి స్థానంలో నిలిచారు. సోమవాం ఖమ్మంలోని జిల్లా సైన్స్ మ్యూజియం నందు జరిగిన పదవ తరగతి ఫిజికల్ సైన్స్ జిల్లా స్థాయి టాలెంట్ టెస్టులో మధిర టివిఎం ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు, ఇంగ్లీష్ మీడియం విభాగాల్లో విద్యార్థులు చింతోజు సాయి, గౌతమ్, షేక్.సిరాజ్‌లు చక్కని ప్రతిభ కనబర్చి జిల్లాస్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. ఈ విద్యార్థులను మధిర ఎంఇఓ వై.ప్రభాకర్, టివిఎం పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

# ఆర్టిసి కార్మికులు సమ్మె నోటీస్ అందచేత



**ప్రజాపక్షం/ మధిర :** రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమైన సమస్కలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు ఆర్టిసి ఉద్యోగులు సోమవారం సమ్మె నోటీస్‌ను డిపో అధికారులకు అందించారు. డిపో జెఎసి చైర్మన్ షేక్ నాగుల్‌మీరా అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌లో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.రామచంద్రరావు మాట్లాడుతూ ఆర్టిసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ యాజమాన్యాలు నిరంకుశంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. ఆర్టిసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని, 2021 వేతన సవరణ వెంటనే అమలు చేయాలని, ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టిసి సంస్థకు ఇవ్వాలని, 2017 వేతన సవరణకు సంబంధించిన అలవెన్స్‌ను పెంచి ఏరియల్‌సను చెల్లించాలని తదితర న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే ఆర్టిసి ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించాలని, లేనిపక్షంలో రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు సమ్మెకు సిద్ధమవుతామని తెలిపారు. ఈ సమావేశంలో జెఎసి నాయకులు కె.అరుణకుమారి, ఎం.రామారావు, కిషోర్‌బాబు, మురళీకృష్ణ, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వైరాలో లక్ష్మీ మోటార్స్ షోరూం ప్రారంభం



**ప్రజాపక్షం/వైరా:** వైరా మెయిన్ రోడ్డులో యూనియన్ బ్యాంక్ డిసిసిబి ప్రక్కన లక్ష్మి మోటార్స్ ఈవి షోరూంను లక్ష్మి మోటార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రజనీకాంత్ సోమవారం ఉదయం ప్రారంభించారు. ఎలక్ట్రికల్ స్కూటీలను అన్ని వర్గాల ప్రజలకు అందుబాటు ధరల్లో విక్రయాలు చేయాలన్న లక్ష్యంతో కంపెనీ వైరా పట్టణంలో నూతన బ్రాంచిని ప్రారంభించినట్లు రజనీకాంత్ తెలిపారు. ప్రారంభం కార్యక్రమంలో మున్సిపాల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్‌చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జున్‌రావు, మాజీ సర్పంచ్ పారుపలి కృష్ణారావు,బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, సీనియర్ జర్నలిస్టు మేడా సూర్యప్రసాద్,ఏదునూరి శ్రీనివాసరావు, ఆదూరి ప్రేమ్‌కుమార్, అక్కిశెట్టి రవితేజ, మిట్టపల్లి రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు దుస్తుల పంపిణీ



**ప్రజాపక్షం/వైరా:** గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పాలడుగులో జిఎస్‌ఎస్ డే కేఏర్ సెంటర్‌లోని 85 మంది నిరుపేద విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు కొత్త బట్టలు పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పల్లె గారమాల్లో పేద పిల్లలకు సహాయం చేయడానికి ఇటువంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని సంస్థ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇమ్మానేయేల్, చైల్డ్ కేర్ సెంటర్ ఇంచార్జి మోదుగు వినోద్‌కుమార్, సంస్థ ప్రతినిధులు, మురళీకృష్ణారెడ్డిడ, సతీష్ డే కేర్ సెంటర్ సిబ్బంది నవీన్, రాజేష్, మహబూబ్‌బి, మణి, గ్రామస్థులు పలువురు పాల్గొన్నారు.